# చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

నిజామాబాద్
శనివారం
11.04.2026

సంపుటి : 16 సంచిక: 194
పేజీలు: 6 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## బెంగళూరుపై రాయల్స్‌దే పైచేయి

క్రీజులోకి దిగితే బౌలర్ ఎవరన్నదీ లెక్కచేయకుండా బంతిని బౌలర్ల చేతుల్లో కంటే బౌండరీ లైన్ ఆవలే ఎక్కువసేపు ఉంచుతున్న వండర్‌కిడ్ వైభవ్ సూర్యవంశీ (26 బంతుల్లో 78, 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) మరోసారి ఆకాశమే హద్దుగా చెలరేగడంతో రాజస్థాన్ రాయల్స్ ఈ సీజన్‌లో వరుసగా నాలుగో విజయాన్ని నమోదుచేసింది. వైభవ్‌తో పాటు ధ్రువ్ జురెల్ (43 బంతుల్లో 81 నాటౌట్, 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) మరో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌తో ఆ జట్టు.. గువాహటిలో డిఫెండింగ్ చాంపియన్స్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరును 6 వికెట్ల తేడాతో ఓడించి అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. మొదట బ్యాటింగ్‌కు వచ్చిన ఆర్‌సీబీ.. రజత్ పాటిదార్ (40 బంతుల్లో 63, 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌కు తోడు కోహ్లీ (16 బంతుల్లో 32, 7 ఫోర్లు), వెంకటేశ్ అయ్యర్ (15 బంతుల్లో 29 నాటౌట్, 1 ఫోర్, 2 సిక్స్‌లు) రాణించడంతో 8 వికెట్ల నష్టానికి 201 రన్స్ సాధించింది.

# ముగిసిన దశాబ్దాల పోరాటం!

- 42 మంది మావోయిస్టులు లొంగుబాటు
- తెలంగాణ స్టేట్ కమిటీ పూర్తిగా నిర్వీర్యం
- ఏకే-47లు, బంగారం పోలీసుల పరం
- ప్రభుత్వం రూ.1.93 కోట్లు విడుదల చేసింది
- అందరికీ ఉచిత హెల్త్ కార్డుల పంపిణీ
- నాయకత్వం లేక సంస్థ కుప్పకూలింది






మహేందర

**తెలంగాణ సరిహద్దు అడవుల్లో తుపాకీ గొట్టం నిశ్శబ్దమైంది. దశాబ్దాల కాలంగా ఎర్రజెండా నీడన సాగిన సాయుధ పోరాటం ఇప్పుడు చరమాంకానికి చేరుకున్నట్లు కనిపిస్తోంది. శుక్రవారం నాడు చోటుచేసుకున్న అనూహ్య పరిణామం మావోయిస్టు పార్టీ పునాదులను కదిలించివేసింది. ఏకంగా 42 మంది మావోయిస్టులు ఒకేసారి పోలీసు యంత్రాంగం ముందు మోకరిల్లడం రాష్ట్ర చరిత్రలో ఒక కీలక మలుపుగా మారింది. లొంగిపోయిన వారిలో అత్యంత కీలకమైన బెటాలియన్ కమాండర్‌తో పాటు మూడు ప్రధాన విభాగాలకు చెందిన సీనియర్ నేతలు ఉండటం గమనార్హం. ఈ పరిణామాన్ని కేవలం సాధారణ లొంగుబాటుగా కాకుండా మావోయిస్టు "సంస్థ నిర్మాణం పూర్తిగా కుప్పకూలిన దశ"గా పోలీస్ ఉన్నతాధికారులు అభివర్ణిస్తున్నారు. విప్లవ పంథాలో కొనసాగుతున్న కేడర్ ఆలోచనా ధోరణిలో వచ్చిన పెను మార్పుకు ఇది నిదర్శనంగా నిలుస్తోంది.**

**చట్టం, స్టేట్ బ్యూరో:**

లొంగిపోయిన వారి వివరాల్లోకి వెళితే పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ ఇన్‌చార్జ్ కమాండర్ సోది మల్లా అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ లొంగుబాటు పార్టీకి కోలుకోలేని దెబ్బగా మారింది. నిఖిల్ నాయకత్వంలోనే గతంలో అనేక దాడులు ప్రణాళికాబద్ధంగా సాగాయి. అతనితో పాటు జేఎంఎంపీ సెక్రటరీగా పనిచేస్తున్న తెలంగాణ స్టేట్ కమిటీ మిలిటరీ చీఫ్ చప నారాయణ అలియాస్ గజేందర్ అలియాస్ మధు లొంగిపోవడం పార్టీ రక్షణ కవచం విచ్ఛిన్నమైనట్లు సూచిస్తోంది. వీరితో పాటు బీకేఏఎస్ఆర్ డివిజనల్ కమిటీ సభ్యుడు కడ్తి సన్ను అలియాస్ మంతు కూడా జనజీవన స్రవంతిలోకి వచ్చారు. మొత్తం 42 మంది క్యాడర్లు మూడు వేర్వేరు విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిలో 21 మంది పీఎల్‌జీఏ బెటాలియన్‌కు చెందిన వారు కాగా, 11 మంది తెలంగాణ స్టేట్ కమిటీలో, మరో 10 మంది దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో కీలక బాధ్యతలు నిర్వహించిన వారు కావడం గమనార్హం. ఈ లొంగుబాటు ప్రక్రియలో మావోయిస్టులు తమ వద్ద ఉన్న అత్యాధునిక ఆయుధ సంపత్తిని పోలీసులకు అప్పగించారు. అడవుల్లో గెరిల్లా యుద్ధానికి వాడే 5 ఏకే47 రైఫిళ్లు, 4 ఎస్ఎల్ఆర్‌లు, 3 ఐఎన్ఎస్ఏఎస్ రైఫిళ్లు ఇప్పుడు పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నాయి. వీటితో పాటు 6 .303 రైఫిళ్లు, 9 ఎంఎం స్టెన్ గన్, 2 8ఎంఎం రైఫిళ్లు, 10 సింగిల్ షాట్ గన్స్, 9 ఎంఎం పిస్టల్, రెండు రివాల్వర్లు సైతం స్వాధీనం చేసుకున్నారు. యుద్ధ తంత్రంలో కీలకమైన బీజీఎల్ గన్‌తో పాటు ఎయిర్ గన్ కూడా అప్పగించారు. ప్రాణాంతకమైన రెండు దేశీయ గ్రెనేడ్లతో పాటు మొత్తం 36 రకాల ఆయుధాలను పోలీసులు రికవరీ చేశారు. కేవలం ఆయుధాలే కాకుండా 1007 రౌండ్ల తూటాలను సైతం వారు అప్పగించారంటే పార్టీ ఏ స్థాయిలో నిరాయుధమైందో అర్థం చేసుకోవచ్చు. ఆయుధాలతో పాటు పార్టీకి చెందిన ఆర్థిక వనరులు కూడా బయటకు రావడం గమనార్హం. లొంగిపోయిన బృందం సుమారు 800 గ్రాముల బంగారాన్ని పోలీసులకు అప్పగించింది. ఈ భారీ మొత్తంలోని బంగారం తెలంగాణ స్టేట్ కమిటీ నిధులుగా భద్రతా దళాలు గుర్తించాయి. పార్టీ కార్యకలాపాల కోసం నిల్వ ఉంచిన ఈ సొత్తు ఇప్పుడు ప్రభుత్వ పరం కావడంతో మావోయిస్టు ఆర్థిక మూలాలు దెబ్బతిన్నాయి. క్షేత్రస్థాయిలో పార్టీ పట్టు కోల్పోవడమే కాకుండా నిధుల నిర్వహణలో తలెత్తిన ఇబ్బందులు కూడా నాయకత్వాన్ని కుంగదీశాయని తెలుస్తోంది. సిద్ధాంతాల కంటే మనుగడ కష్టంగా మారిన పరిస్థితుల్లోనే వీరు బయటకు వచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తూ తదుపరి వ్యూహాలను రూపొందిస్తోంది. ఈ భారీ లొంగుబాటుతో తెలంగాణ స్టేట్ కమిటీ కథ దాదాపు ముగిసినట్లేనని పోలీసులు బాహాటంగానే ప్రకటిస్తున్నారు. ఒకప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మావోయిస్టు కార్యకలాపాలను సమన్వయం చేస్తూ సమాంతర వ్యవస్థను నడిపిన ఈ కమిటీ ఇప్పుడు కార్యాచరణ స్థాయిలో నామమాత్రంగా కూడా లేదని స్పష్టం చేశారు. ప్రధాన నాయకత్వం లొంగిపోవడంతో కింది స్థాయి క్యాడర్‌లో తీవ్ర నైతిక స్థైర్యం దెబ్బతింది. తెలంగాణ గడ్డపై పార్టీ ఉనికిని చాటేందుకు ప్రయత్నించిన ప్రధాన కమిటీ ఇప్పుడు పూర్తిగా నిర్వీర్యమైపోయింది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రభావాన్ని పునరుద్ధరించాలని చూసిన మావోయిస్టుల ఆశలు ఈ పరిణామంతో అడియాశలయ్యాయి. ఇకపై రాష్ట్రంలో వారి కదలికలు ఉండటం అసాధ్యమని భద్రతా వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. కేవలం రాజకీయ కమిటీలే కాకుండా మావోయిస్టుల సైనిక దళమైన పీఎల్‌జీఏ బెటాలియన్ కూడా విచ్ఛిన్నం కావడంతో అడవుల్లో తుపాకుల మోత మూగబోయే అవకాశం కనిపిస్తోంది. వరుస లొంగుబాట్ల వల్ల పార్టీలో తీవ్రమైన నాయకత్వ శూన్యత ఏర్పడింది. ఆదేశాలు ఇచ్చే వారు లేక, క్షేత్రస్థాయిలో పోరాడే శక్తి లేక క్యాడర్ అయోమయంలో ఉంది. అధికారిక గణాంకాల ప్రకారం 2024 నుంచి ఇప్పటివరకు ఏకంగా 761 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. కేవలం 2026 సంవత్సరంలోనే ఇప్పటివరకు 205 మంది అడవిని వీడటం చూస్తుంటే పోరాట పంథా పట్ల విముఖత ఎంతగా పెరిగిందో స్పష్టమవుతోంది. యువత ఎక్కువగా లొంగిపోతుండటం పార్టీ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. లొంగిపోయిన వారి పునరావాసం విషయంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంది. 42 మంది మావోయిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే రూ.1.93 కోట్లు విడుదల చేసింది. ఇందులో తెలంగాణకు చెందిన ఒక సభ్యునికి గరిష్టంగా రూ.4 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. మిగిలిన 41 మందికి తక్షణ అవసరాల కోసం ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ప్రాథమిక సాయం అందించారు. వీరికి సంబంధించిన పత్రాల పరిశీలన పూర్తయిన తర్వాత ప్రభుత్వం నుంచి అందే పూర్తిస్థాయి పునరావాస ప్యాకేజీలు అందుతాయి. అసాంఘిక కార్యకలాపాలకు స్వస్తి చెప్పి సాధారణ పౌరులుగా జీవించాలనుకునే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఆర్థిక ప్రోత్సాహకాలు ఇతర సభ్యులను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఆర్థిక సాయంతో పాటు లొంగిపోయిన మావోయిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. అందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. 2024 నుంచి 2026 మధ్య కాలంలో అడవిని వీడి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ వైద్య సదుపాయం వర్తిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అడవుల్లో కఠినమైన జీవితం గడపడం వల్ల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మాజీ నక్సలైట్లకు ఇది గొప్ప ఊరటనిస్తుంది. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే అవకాశం కల్పించడం ద్వారా ప్రభుత్వం వారి పట్ల మానవీయ కోణంలో స్పందిస్తోంది. కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని పోలీస్ యంత్రాంగం స్పష్టం చేసింది. అడవిలో ఇంకా అజ్ఞాతవాసంలో ఉన్న వారిని ఉద్దేశించి డీజీపీ శివధర్ రెడ్డి కీలక పిలుపునిచ్చారు. అపనమ్మకాలు, భయాలు వీడి ప్రతి ఒక్కరూ లొంగిపోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐదుగురు మాత్రమే వివిధ రాష్ట్రాల అడవుల్లో క్రియాశీలంగా ఉన్నట్లు పోలీసులు లెక్క తేల్చారు. ఆ ఐదుగురు ప్రముఖ నేతలు గణపతి, నరహరి, సుజాత, మంగ్తు, రూపి అని గుర్తించారు. వీరు కూడా ప్రభుత్వ పునరావాస పథకాలను సద్వినియోగం చేసుకుని సమాజంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. వీరి లొంగుబాటుతో తెలంగాణ నుంచి మావోయిస్టు మూలాలు పూర్తిగా తొలగిపోతాయని పోలీసులు భావిస్తున్నారు. ఈ దిశగా వారి కుటుంబ సభ్యుల ద్వారా చర్చలు జరిపేందుకు కూడా యత్నిస్తున్నారు.



# కేసీఆర్‌ను కలిసిన జీవన్ రెడ్డి

- ఎర్రవెల్లిలో కేసీఆర్-జీవన్ రెడ్డి భేటీ హాట్ టాపిక్
- "దేవుడే పంపిండు" అంటూ జీవన్ రెడ్డి భావోద్వేగం
- బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన కేసీఆర్
- ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాల సంకేతాలు

**చట్టం, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ రాజకీయాల్లో దశాబ్దాల అనుభవం ఉన్న ఇద్దరు దిగ్గజ నేతలు.. ఒకరు ఉద్యమ నాయకుడు కేసీఆర్, మరొకరు రైతు పక్షపాతి జీవన్ రెడ్డి. సుదీర్ఘ విరామం తర్వాత ఈ ఇద్దరు నేతలు ఒక్కటవ్వడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. శుక్రవారం నాడు ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న జీవన్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు , పార్టీ ముఖ్య నేతలు ఘనస్వాగతం పలికారు. కేసీఆర్ నివాసంలోకి అడుగుపెట్టిన జీవన్ రెడ్డిని చూడగానే గులాబీ అధినేత సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు. "అన్నా.. తెలంగాణకు నష్టం జరుగుతున్న ఈ సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. అందుకే మీతో కలిసి పని చేయమని ఆ దేవుడే నన్ను మీ దగ్గరికి పంపిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్లకైనా మీతో కలిసి పనిచేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది అన్నా.." అంటూ మనసులోని మాటను వ్యక్తం చేస్తూ కళ్లవెంట నీళ్లు పెట్టుకున్నారు. దీంతో కేసీఆర్ వెంటనే ఆయనను అనునయిస్తూ, అప్యాయంగా దగ్గరకు తీసుకుని హృదయపూర్వక ఆలింగనం చేసుకున్నారు. అనంతరం జీవన్ రెడ్డిని దుశ్శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందించి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ భేటీలో కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె. సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జీవన్ రెడ్డి వెంట ఆయన కుమారులు, జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కూడా ఉన్నారు. కాసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడుకున్న అనంతరం, కేసీఆర్ స్వయంగా జీవన్ రెడ్డి బృందానికి మధ్యాహ్న భోజన ఆతిథ్యం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను "అన్నా" అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ రోడ్డున పడిన
# మంత్రి వివేక్ పట్టించుకోరా ?

- మంత్రి వివేక్ తమను పట్టించుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది
- సిఐటియూ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్

**చట్టం రామకృష్ణాపూర్ (మందమర్రి):**


సింగరేణి యాజమాన్యం తమను యథావిధిగా విధుల్లోకి తీసుకోవాలని ప్రైవేట్ సెక్యూరిటీ కార్మికులు కొనసాగిస్తున్న నిరసన కార్యక్రమలు 5వ రోజుకు చేరుకున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం మందమర్రి పట్టణంలోని బస్ స్టాండ్ ఏరియాలో ప్లకార్డులతో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నిరసన చేపడుతున్న సెక్యూరిటీ సిబ్బందికి ఎస్.సి.కె.ఎస్ సిఐటియూతో పాటు బెల్లంపల్లి ఏరియా టీబీజీకేఎస్ మద్దతు తెలుపుతూ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్, అంబాల ఓదెలు లు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం టెండర్ పేరుతో 220 మంది కార్మికులను తొలగించాడం దురదృష్టకరమని అన్నారు. అధికారులు తమ నిర్లక్ష్యన్ని కప్పిపుచ్చుకునేందుకే టెండర్ల పేరుతో కాలయాపన చేస్తున్నారనే మండిపడ్డారు. 220 కుటుంబాలు రోడ్డున పడ్డ విషయం తెలిసినప్పటికీ కార్మిక శాఖ మంత్రి తమకు పట్టనట్లు వ్యవహరించడం పట్ల తీవ్ర సెక్యూరిటీ సిబ్బంది తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టు సెక్యూరిటీ సిబ్బంది చేస్తున్న ఆందోళనలు 5వ రోజుకు చేరుకున్న మంత్రి వివేక్ స్పందించకపోవడం చాలా ఆశ్చర్యానికి గురి చేస్తుందని అన్నారు. 12 సంవత్సరాలుగా సింగరేణిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తు తమ అనుభవాన్నే కాకుండా వాళ్ల విలువైన భూములను సైతం కోల్పోవడం జరిగిందని కార్మికుల పట్ల అధికారులు వ్యవహరిస్తున్న తీరును మార్చుకోవాలని డిమాండ్ చేశారు వెంటనే కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవ తీసుకొని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఎలాంటి షరతులు లేకుండా పాత పద్ధతిలోనే ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని విధుల్లోకి తీసుకోవసలని కోరారు. లేదంటే కార్మికుల కుటుంబాలతో రోడ్లపై నిరసనలు చేయడానికి వెనుకడబోమని, ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తామని సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గడ్డపోతారం పారిశ్రామికవాడలో
# భారీ అగ్నిప్రమాదం

- సాల్వెంట్ పేలుడు.. భారీ మంటలు
- రెండు గంటలుగా ఫైర్ ఫైట్
- దట్టమైన పొగ.. భయాందోళన
- ప్రాణనష్టం లేదు, నష్టం భారీ

**చట్టం, సంగారెడ్డి**



సంగారెడ్డి జిల్లాలోని గడ్డపోతారం పారిశ్రామిక ప్రాంతం భారీ అగ్నిప్రమాదంతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. స్థానిక గోదాంలో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు పెను ప్రమాదానికి దారితీశాయి. గత రెండున్నర గంటలుగా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నప్పటికీ, పరిస్థితి ఇంకా పూర్తిగా నియంత్రణలోకి రాలేదు. ప్రాథమిక సమాచారం ప్రకారం, గోదాంలో నిల్వ ఉంచిన సాల్వెంట్ కెమికల్ డ్రమ్ములు ఒక్కసారిగా పేలిపోవడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. డ్రమ్ముల్లో ముడిసరుకు భారీగా ఉండటంతో మంటలు క్షణాల్లో వ్యాపించి, దట్టమైన నల్లటి పొగ ఆకాశమంతటా కమ్మేసింది. ఈ అగ్నికీలల తీవ్రత కారణంగా సమీప ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటలను ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. అయితే, కెమికల్ సాల్వెంట్స్ ఉండటం వల్ల మంటలు తగ్గకపోగా మరింతగా ఎగసిపడుతున్నాయి. దీనికి తోడు దట్టమైన పొగ కారణంగా లోపలికి వెళ్లడం అగ్నిమాపక సిబ్బందికి పెద్ద సవాలుగా మారింది. ప్రమాద తీవ్రత దృష్ట్యా మంటలు పక్కనే ఉన్న ఇతర పరిశ్రమలకు వ్యాపించకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు . ఈ భారీ అగ్నిప్రమాదంలో గోదాంలోని ముడిసరుకు పూర్తిగా అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున ఆస్తి నష్టం సంభవించి ఉండవచ్చని ప్రాథమిక అంచనా.

# అన్ని వర్గాల విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య

- పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాం
- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**చట్టం న్యూస్ లింగంపేట్ :**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుతో అన్ని వర్గాల పిల్లలకు బంగారు భవిష్యత్తు బాట వేస్తామని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం లింగంపేట మండలంలోని మోతే గ్రామ సమీపంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ మాట్లాడుతూ జీవితంలో మర్చిపోలేని రోజు అని ఆయన అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ చరిత్రలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్నేషనల్ స్థాయి విద్యాబోధన అంతర్జాతీయ చదువుతూ పోటీపడేందుకు ఈ పాఠశాల ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ రెసిడెన్షియల్ పాఠశాలలో కులము మతము పేద ధనిక వర్గం లేకుండా బోధన చేపట్టడం జరుగుతుందన్నారు. 25 ఎకరాలలో పాఠశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో 2600 మంది విద్యార్థులు విద్యా బోధన చేపట్టడం జరుగుతుందన్నారు. 64 గదులు ఏర్పాటు చేస్తున్నామని 1300 మందికి ఒకేసారి భోజనం ఏర్పాటు చేయడానికి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. క్రీడలు. గ్రంథాలయం, కంప్యూటర్ క్లాసులు డిజిటల్ క్లాసులు అంతర్జాతీయ ప్రమాణాలను రూపొందించడం జరుగుతుందన్నారు.. ఈ పాఠశాలలో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఒకే చోట చదువుకునే సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. అంతేకాకుండా, విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, క్యాంటిన్ సౌకర్యం, వసతి గృహాలు వంటి అన్ని సదుపాయాలతో ఈ విద్యాసంస్థను నిర్మిస్తున్నామని వివరించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 105 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు అనంతరం జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ చెక్క జిల్లా కలెక్టర్ ఆషిస్ సాంగ్వన్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తదితరులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ, రాజేష్ చంద్ర, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ గ్రామ సర్పంచ్ సుజాత అశోక్ రావు, ఆర్డీఓ ప్రభాకర్, స్థానిక తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో నరేష్, ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్, ఎల్లారెడ్డి ఏఎం వైస్ చైర్మన్ రాజు, మాజీ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ దశరథ నాయక్, సర్పంచుల పోరం అధ్యక్షుడు సక్రు నాయక్, సర్పంచులు సర్పంచ్లు ప్రత్యూష సాయిరాం గోకుల్, కాశిరాం, సర్వనన్ నాయక్, మండల కో ఆర్డినేషన్ కమిటి సభ్యులు ఎల్లమయ్య, నాగరాజు, నగేష్, సాయికుమార్, ఆయా గ్రామల సర్పంచులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## చట్టం పేపర్ శీర్షికకు స్పందించిన తహసిల్దార్




**చట్టం రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం తునిగండ్ల గ్రామంలో 94 సర్వే నంబర్ ప్రభుత్వానికి చెందినదని చట్టం పేపర్లో 29న వెలువడిన శీర్షికపై రెవెన్యూ వర్గాలు స్పందించాయి. ఈ విషయంపై తహసిల్దార్ రజిని కుమారి స్పందిస్తూ, తమ దృష్టికి వచ్చే ఎటువంటి ఫిర్యాదులైనా తమ పరిధిలో పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని, కొంత ఆలస్యం జరిగినా స్పందించలేదని అనుకోవద్దని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రాంత ప్రజలు ఈ స్పందనపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆనందం వ్యక్తం చేస్తూ అధికారుల చర్యలను స్వాగతించారు.

## తెలంగాణ జాగృతి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుగా బ్యాగరి సాయిలు



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండల జాగృతి SC సెల్ అధ్యక్షులు గా భవానిపేట గ్రామానికి చెందిన బ్యాగరి సాయిలు నియమించినట్లు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు ఎదురుగట్ల సంపత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంపత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కవిత నాయకత్వంలో తెలంగాణ జాగృతి ఒక బలమైన రాజకీయ శక్తిగా మారిందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ జాగృతి సత్తా చాటుతుందన్నారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బ్యాగరి సాయిలు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు అప్పజెప్పిన బాధ్యతలు తుచ తప్పకుండ పాటిస్తూ పార్టీ అభివృద్ధి కొరకు తాను శక్తివంతంగా కృషి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎన్నికైన తనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు వసంత, జిల్లా కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, జిల్లా ST సెల్ అధ్యక్షులు జైల్ సింగ్, లింగంపేట మండల జాగృతి అధ్యక్షులు పోకల సాయిరాం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలం లోని పోల్కంపేట్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామ సర్పంచ్ దివిటి రమేష్ గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం లాంటిది అని అన్నారు. ఆడపిల్ల తల్లిదండ్రులకు ఎంతో భరోసనిచ్చే గొప్ప పథకం అన్నారు, గ్రామంలో మొత్తం తొమ్మిది మందికి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు రాగ, 8 మందికి ఒక్కో లబ్ధిదారునికి 100116/ రూపాయల చెక్కులు పంపిణి చేశామన్నారు. ఉపసర్పంచ్ మునావత్ లలిత విట్టల్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అశ్వఖ్, GPO శ్రీకాంత్, వార్డ్ మెంబర్స్ బండారు హేమలత వెంకటరెడ్డి, సాతెల్లి సాయిలు, బాసు సాయిలు, కర్రే సామ్రాట్, బసని సుశీల నల్ల పోచయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట మండల కేంద్రంలోని 13వ వార్డులో శుక్రవారం స్థానిక ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు 7 లక్షల రూపాయలతో వ్యయం తో సిసి రోడ్ పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ గౌడ రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ ను స్థానిక కస్తూర్బా పాఠశాల నుండి రామాలయం వరకు రామాలయం నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక సైడు వెయ్యడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రసాద్ గౌడ్, స్థానిక 13వ వార్డు మెంబర్ గుండా బాలకిషన్, కస్తూర్బా స్కూల్ హెచ్ఎం, వార్డ్ మెంబర్ కుమ్మర్ రాజు, స్థానిక మైనార్టీ నాయకుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అబ్దుల్ వహబ్, స్థానిక వ్యాపారులు కాటిపల్లి శ్రీధర్ గుప్తా, కొత్త సంతోష్ కుమార్ గుప్తా, పెద్దపుల్ల లక్ష్మయ్య, ఆవుల భాస్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది ఆచార్ల నరసింహులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నవీపేట్ మహాలక్ష్మి ఆలయంలో అన్నప్రసాద వితరణ



**చట్టం నవీపేట్ :** మండల కేంద్రంలోని దర్యాపూర్ కాలనీలో గల మహాలక్ష్మి ఆలయంలో సోషల్ వర్కర్ వడ్డీ రవి ఆధ్వర్యంలో ప్రతి నెల రెండో శుక్రవారం నిర్వహించే మహాఅన్న ప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది భక్తులుపాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. మహా అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహకరించినందుకు వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. దాతలకు అమ్మవారి ఆశీస్సులు వారిపై వారి కుటుంబం పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు. అతి త్వరలో మహాలక్ష్మి మందిరం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని దాతలు ముందుకు వచ్చి తమ యొక్క సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ వడ్డే రవి, దేవరాజ్, శ్రీకాంత్, బబ్లు, నరేష్, శ్రీనివాస్, గోపి, సందీప్ గౌడ్, ప్రవీణ్, రాములు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ లో 18 రోజుల పసికందు విక్రయం కలకలం



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** బాన్సువాడ మండలం, సోమేశ్వర్ గ్రామంలో ఈ రోజు అమానుష ఘటన జరిగింది.నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామనికి చెందిన కిస్టవ్వ 18 రోజుల ఆడ శిశువును బీర్కూర్ మండలం దామరంచ గ్రామానికి చెందిన అనురాధకు లక్ష రూపాయలకు అమ్మింది.కిస్టవ్వకు ఇప్పటికే ముగ్గురు ఆడపిల్లలు, 4 వ సంతానం కూడా అమ్మాయి పుట్టింది. ఇక భర్త శివయ్య కూలిపనులు చేసి కుటుంబాన్ని పోషిస్తాడు. కాగా వారు ఆడ పిల్లలను పోషించలేక 4 వ పాపను అమ్మినట్లు తల్లి కిస్టవ్వ తెలిపింది. ఈ సంఘటనపై ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తుల శ్రీధర్ తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో కాలి బూడిదైన మొక్కజొన్న



**చట్టం, తానుర్ :** నిర్మల్ జిల్లా తానురు మండలం ద హగాం గ్రామంలో విద్యుత్ ఘాతంతో రెండు ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా బూడిదయింది దాదాపు రెండు లక్షల పైచిలుకు పంట నష్టపరిహారం వాటిల్లింది. దహగాం గ్రామానికి చెందిన సుధాకర్ పాటిల్ అనే రైతు కు చెందిన మక్కా పంట గత నాలుగు నెలల నుండి అహర్నిశలు కష్టపడి 8 సార్లు రాత్రి పగలు అనక మీరు అందించి ఎంతో కష్టపడి నోటికి వచ్చిన పంట నేలపాలైంది. దీనితో రైతు రోధనాలు గ్రామంలో మిన్నంటాయి, మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ తో ఈ దుర్ఘటన సంభవించడంతో పంట పూర్తిగా కాలిపోవడం జరిగింది దీనితో సదరు రైతు వ్యవసాయ అధికారులు సర్వే చేసి మాకు ఆదుకోవాలని ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులను వేడుకోవడం జరిగింది కాలిపోయిన పంటను చూడటానికి సమీప గ్రామంతో పాటు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు ఇప్పటికే చూడటానికి వస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికి రైతు తమ రోదనతో వేడుకుంటున్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇప్పించాలని సబ్ కలెక్టర్‌కు వినతి

**చట్టం, నిజాంసాగర్ :** భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు భూమి పూజ కోసం అనుమతి ఇప్పించాలని నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు శుక్రవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో డా॥ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు గత ఆరు సంవత్సరాలుగా పంచాయితి కార్యవర్గం,అధికారులను విన్నవించుకోగా అనుమతి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పరిదిలోని మూడు కూడళ్ళలో స్థలాలు పరిశీలించి ఇవ్వాలని కోరిన విగ్రహ ఏర్పాటును నిరాకరించారు. అంతేకాకుండా దళిత వాడల్లోనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దేశానికి దిక్సూచి అయిన బాబాసాహెబ్ విగ్రహం అచ్చంపేట గ్రామ పంచాయతి ఆవరణలో ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇప్పించాలని ఈ విగ్రహం ఏర్పాటుతో ప్రజలంతా ఆయనను స్మరించుకునే వీలు ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కావున అచ్చంపేట్ గ్రామ పంచాయితి ఆవరణలో డా॥ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆదేశాలు జారి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట్ అంబేడ్కర్ యూత్ అధ్యక్ష్యడు సాయిలు, ఉపాధ్యక్ష్యలు అశోక్ అబ్రహం , కార్యదర్శి మాజీ AMC చైర్మన్ నర్సింలు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు మైశయ్య, డివిజన్ అధ్యక్షుడు,దేశాయిపేట్ ప్రశాంత్ కుమార్, మాల మహానాడు అధ్యక్షుడు మల్లూరు సాయిలు, అంబేద్కర్ సంఘం ముఖ్య నాయకులు చింతల గంగాధర్, దొణకంటి పాండురంగం, జిల్లా ఉపాధ్యక్షుడు రవి, పట్టణ అధ్యక్షుడు విజయ్, డివిజన్ నాయకులు తాటి రాములు, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ అరెస్టులతో ముదిరాజ్ ఉద్యమం అణగదొక్కలేరు

**జంగిటి శ్రీనివాస్**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ముదిరాజ్ సంఘాల ఉద్యమాన్ని అక్రమ అరెస్టులతో అణచలేమని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ముదిరాజులను బీసీ “ఏ” వర్గంలోకి చేర్చుతామని ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం చిన్నకోడూరు పోలీసులు, ఉస్మానియా యూనివర్సిటీ ముదిరాజ్ చైతన్య వేదిక చేపట్టిన గాంధీభవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ముదిరాజ్ ఉద్యమకారులను అరెస్టు చేసిన ఘటనపై స్పందిస్తూ ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ అమలు కాలేదని విమర్శించారు. జి.ఓ 15/09 అమలు విషయంలో జాప్యం జరుగుతోందని, ఉచిత చేపపిల్లల పంపిణీ, సబ్సిడీ రుణాలు, సబ్సిడీ వాహనాల వంటి పథకాలు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం ముదిరాజ్ వర్గాలపై నిర్లక్ష్యంగా భావిస్తున్నామని తెలిపారు. అరెస్టు చేసిన ముదిరాజ్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఏప్రిల్ నెలలోనే ముదిరాజులను బీసీ “ఏ”లో చేర్చకపోతే మే 15న అసెంబ్లీ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో జంగిటి శ్రీనివాస్, పరశురాములు, జంగిటి ఆనందం, ఏయ్య రాజయ్య, గుడిపల్లి వికాస్ ఉన్నారు.

## చలివేంద్రాల ప్రారంభోత్సవం




**aచట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శ్రీ భాషిత పాఠశాల ఆధ్వర్యంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాలను పాత బస్టాండ్ లో ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకటరెడ్డి, జంబి హనుమాన్ ఆలయ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నూతుల నారాయణ రెడ్డి, సి.పి.ఐ.ఎం.ఎల్ రాష్ట్ర నాయకులు బి. దేవారంల చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో త్రాగు నీటి అవసరం అత్యంత కీలకం. అందరికీ చల్లటి నీళ్లు అందించడం బాధ్యతగా భావించి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీ భాషిత పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. నీటి ఇబ్బందుల దృష్ట్యా ఇలాంటి చలివేంద్రాలను ప్రారంభించడం హర్షనీయమైన విషయం. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి శ్రీ భాషిత పాఠశాల యాజమాన్యం ఆదర్శ ప్రాయమని వారు ప్రశంసించారు. మనం ఉన్నతంగా, గొప్పగా నిలబడడానికి సమాజమే కారణం అని, అట్టి సమాజానికి మనం కూడా ఎంతో కొంత ఉపయోగపడే విధంగా ఉండాలి అనే అభిప్రాయంతో ప్రజల ఆరోగ్యాన్ని, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ చలివేంద్రాలను ప్రారంభించామనీ భాషిత సుందర్ అన్నారు. వేసవికాలంలో ఎక్కువగా డీహైడ్రేషన్ సమస్యతో, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు బాధపడతారని అందుకే, ప్రతి ఒక్కరికి చల్లని, పరిశుభ్రమైన త్రాగు నీటిని అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమం కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా శ్రీ భాషిత నిర్వహించిన సేవా కార్యక్రమం అని అన్నారు. ఆర్మూర్ లో నాలుగు ముఖ్యమైన ప్రాంతాలైన, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, మామిడిపల్లి X రోడ్ (రాజా రమేష్ థియేటర్), పెర్కిట్ బస్టాండ్ ల వద్ద చలి వేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన అతిథులకు, పాఠశాల సిబ్బందికి, శ్రేయోభిలాషులకు, సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా, వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముదిరాజ్ ఉద్యమంపై ఉక్కుపాదం.. ముందస్తు అరెస్టులతో ఆగ్రహం

**బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి తక్షణ మార్పు చేయాలని డిమాండ్**



**చట్టం/ ఎల్లారెడ్డి :** ముదిరాజ్ జాతి ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం జరుగుతున్న ఉద్యమాన్ని ముందస్తు అరెస్టులతో అణచివేయాలన్న ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి. విఠల్ ముదిరాజ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన బీసీడీ నుంచి బీసీఏలోకి మార్పు హామీని అమలు చేయకపోవడం ముదిరాజ్ సమాజాన్ని మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న శాంతియుత నిరసన కార్యక్రమానికి వెళ్లే నాయకులను అర్ధరాత్రి నుంచే ఇళ్లలో గృహ నిర్బంధం చేసి, పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు. ముందస్తు అరెస్టులకు గురైన వారిలో ఎల్లారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ముదిరాజ్, సొసైటీ మాజీ చైర్మన్ ఏగుల నర్సింలు ముదిరాజ్ తో పాటు వివిధ మండలాల పలువురు నాయకులు ఉండటం ఆగ్రహానికి దారితీసిందన్నారు. తెలంగాణలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ సమాజాన్ని రాజకీయంగా, ఆర్థికంగా చిన్న చూపు చూస్తున్నారని, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించకపోవడం వల్ల యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఇది స్పష్టమైన హెచ్చరిక అని, లాఠీలతోనూ.. అరెస్టులతోనూ ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. గతంలో కామారెడ్డి నుంచి ప్రారంభమైన ముదిరాజుల ధర్మయుద్ధ ర్యాలీ ప్రభుత్వాలను కుదిపేసిందని గుర్తు చేస్తూ, ముదిరాజులు ఏకమైతే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించాలని హెచ్చరించారు. ముందస్తు అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా విడుదల చేయాలని, GO MS No.15ను వెంటనే అమలు చేసి బీసీఏలోకి మార్పు ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన 'మేమెంతో మాకంత' అనే న్యాయమైన వాటా కల్పించాలని కోరారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ నాయకులు, యువత, మహిళలు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకమై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని డా. బి. విఠల్ ముదిరాజ్ స్పష్టం చేశారు.

## సలాబత్ పూర్ వద్ద చెక్ పోస్టును తనిఖీ చేసిన ఎంఆర్ఓ ఎండి ముజీబ్



**మద్నూర్ చట్టం;** యాసంగి వరి పంట సన్నం వడ్లు ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణలోకి రాకుండా ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర సరిహద్దు సలాబత్ పూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్ తనిఖీ చేశారు. రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్ శాఖల సిబ్బంది తో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ గారు తెలిపారు. ఈ తనిఖీ బృందం లో జి పి ఓ నర్సింలు, ఏఈఓ సరోజ, కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండలం మిర్ధపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మిర్ధపల్లి సర్పంచ్ యల్ల సాయి రెడ్డి, ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యం పాలైన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధి పొందిన వారిలో లావణ్య 60000, రాజన్న 58000 నారాయణ 56000, నరసయ్య 18000, దేవిదాస్ 15000 వేల రూపాయల లబ్ధి పొందారు. ఈ సందర్భంగా మిర్ధపల్లి గ్రామ సర్పంచ్ యల్లా సాయిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి పేదవాడిని అభివృద్ధి చేయాలనే లక్ష్యం ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి ప్రతి పేదవాడి సమస్యని తెలుసుకొని ఆ సమస్యని తీర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని ఇందుకుగాను కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండు నారాయణ, ఉప సర్పంచ్ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఫోటో:మిర్ధపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచ్ యల్లా సాయి రెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు

## అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని శుక్రవారం స్థానిక ముధో నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ చేతుల మీదుగా అంగన్‌వాడీ సిబ్బందికి స్మార్ట్ మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పోషణ అభియాన్ కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బందికి అందించిన మొబైల్ ఫోన్ల ద్వారా పోషణ ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని సమయానికి నమోదు చేసి ప్రభుత్వానికి చెర దియడం సులభమవుతుందని, ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా ఇచ్చిన స్మార్ట్ ఫోన్లు ర్యాం తక్కువ ఉన్నందున సాంకేతిక సమస్యతో పని చేయకపోవడంతో గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ నూతన స్మార్ట్ఫోన్లను కొనుగోలు చేసి అందజేయడం జరిగింది. దీన్ని విధి నిర్వహణలో భాగంగా ప్రతి అంగన్వాడీ టీచర్లు బాధ్యతయుతంగా ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఈ స్మార్ట్ఫోన్లను జిల్లా మహిళా అధికారిని డిడబ్ల్యూఓ వినూత్న చేతుల మీదుగా 169 చేరవాణిలను ముధోల్ ప్రాజెక్ట్ పరిధిలోని, బాసర తానూర్, లోకేశ్వరం ముధోల్ ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన అంగన్వాడి టీచర్లకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముధోల్, భైంసా ప్రాజెక్ట్ అధికారిని, సరోజిని సరిత సూపర్వైజర్లు మీనా, ఉమా, నిఖిత, సాలోక్య, రోజా, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## వేగవంతంగా కొనసాగుతున్న నూతన ఇంద్రమ్మ గృహ పనులు



**చట్టం, తానూర్ :** నిర్మల్ జిల్లా తానూర్ మండలం లోని ఝరి (బి) గ్రామం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద నిరుపేదలకు అందిస్తున్న ఇంద్రమ్మ గృహం లో భాగంగా గ్రామంలో ఇప్పటికే ఇందిరమ్మ గృహాలు అర్హులైన లబ్ధిదారులకు మంజూరు కావడంతో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఉండేపోళ్ళ యోగితా, ఇంద్రమ్మ ఇళ్ల స్లాబ్ ను శుక్రవారం వేయడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వేదమ బొజ్జు పటేల్ కు ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ కి, ముధోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ కు ఝరి బి గ్రామం ఇందిరమ్మ కమిటీ సభ్యులందరికీ గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఇప్పటివరకు మా గ్రామంలో 12 స్లాబ్లు ఇందిరమ్మ ఇల్లు స్లాబ్లు వేయడం జరిగింది. అని గ్రామస్తులు లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి డైరెక్టర్ మేకల దేవదాస్, జల్లేవార్ రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గైక్వాడ్ సాయినాథ్, ఝరి, ఉండేపోల్ల సాయినాథ్, ఉండేపోల్ల లక్ష్మణ్, ఉండే పోల్ల లక్ష్మణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నూతన మహాలక్ష్మి ఆలయ నిర్మాణం ప్రారంభం

**మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్**



**చట్టం, కుంటాల :** నిర్మల్ జిల్లా కుంటాల మండలం పరిధి లోని విట్టాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి ఆలయాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గన్న భోస్లే నారాయణ్ రావు పటేల్ మాజీ శాసన సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మాజీ శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామస్తులు నారాయణ పటేల్ కు డప్పుల మేళతాడాలతో స్వాగతం పలికి ఆలయానికి చేరుకోగా ఆలయ పూజారులు పటేల్ కు ప్రత్యేక కుంకుమార్చన పూజలు చేపట్టిన అనంతరం మహాలక్ష్మి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించి షాలోతో ఆలయ కమిటీ గ్రామస్తులు విడిసి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ భోజారం పటేల్, రామ్ చంద్ర రెడ్డి, చంద్ర కాంత్, మాజీ సొసైటీ చైర్మన్ శ్యామ్ రావు పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యకులు శంకర్ చంద్ర, లింభ సర్పంచ్ మహేందర్, మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అంతకుముందు మహాలక్ష్మి ఆలయ ప్రారంభోత్సవానికి గ్రామానికి చెందిన ఆడపడుచులతోపాటు మహా మంగళ హారతులతో ఆలయ ప్రారంభోత్సవంలో వేదమంత్రాలు మధ్య వేద పండితులు అంగరంగ వైభవంగా ఉత్సవ కార్యక్రమం నిర్వహించగా మహిళలు పురుషులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టగా గ్రామస్తులులతోపాటు పరిసర గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి అవసరం

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో సంక్షేమ వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక సంక్షేమ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి తరగతి గదులు, భోజనశాల, వంటగదిని పరిశీలించారు. వంటశాల మరియు నిల్వ గదిని తనిఖీ చేసి, విద్యార్థులకు మెనూ ప్రకారం సమయానికి పౌష్టికాహారం అందించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య, వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం, సిబ్బంది వివరాలు, మౌలిక వసతులపై సమగ్రంగా సమీక్షించారు. అనంతరం వికారాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు సరఫరా అవుతున్న నిత్యావసర సరుకులు, బియ్యం, చక్కెర పంపిణీ విధానాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్, పంపిణీ రికార్డులను తనిఖీ చేసి సరుకులు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని నిర్ధారించారు. ఏప్రిల్, మే, జూన్ నెలల బియ్యాన్ని ఒకేసారి తూకం చేసి అందించే విధానాన్ని సమీక్షించి, నాణ్యమైన సరుకులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవల పరిస్థితిని సమీక్షించారు. వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్స, ఔషధాల లభ్యతపై వివరాలు తెలుసుకున్నారు. వివిధ వార్డులు, అత్యవసర విభాగం, ల్యాబ్, ఫార్మసీని తనిఖీ చేశారు. రోగులకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రమాదేవి, డీఎంసీఎస్ మురళీకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చట్టం భీంగల్ :** భీంగల్ పురపాలక కార్యాలయం నందు పట్టణంలో మంజూరైన 20 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బోదిరె నాగమణి స్వామి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగినది. అనారోగ్యానికి గురైె సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి చెక్కులు మంజూరు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. పట్టణంలో వివిధ వార్డ్ కు చెందిన 20 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి, బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సంటి లత నర్సయ్య, కౌన్సిలర్ తోట సతీష్, సందీప్, ఆరెపల్లి నాగేంద్రబాబు, అనంతరావు, ప్రజా ప్రతినిధులు బాలగంగాధర్, గంగయ్య, నవీన్, కిరణ్, దినేష్, శ్రీకాంత్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత

**భువనేశ్వరి పీఠాధిపతులు కమలానంద భారతి స్వామి**

**కల్లూరు లో ఘనంగా హిందూ సమ్మేళనం**




**చట్టం, లోకేశ్వరం :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో లోకేశ్వరం ఉప మండలం కల్లూరు ఖండంలోని హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా భువనేశ్వరి పీఠాధిపతి గన్నవరం కు చెందిన పూజ్య శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు ఆధ్యాత్మిక ఉపన్యాసం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మన భారతదేశం సనాతన సంస్కృతిక సాంప్రదాయాలకు చెందిన ఎన్నో దేవి దేవతలు రామాయణ మహాభారతం కలిగి ఉన్న దేశం, మనదేశంలో ఎన్నో మహానదులు ఉపనదులు సముద్రాలు మంచుకొండలు ప్రకృతి కిటకిటలాడే పక్షులు జంతువులు ఉన్నాయి ప్రతి ఒక్కరూ మన సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం బాధ్యతగా తీసుకొని నిత్యం దైవ నామస్మరణతో ఉంటే ప్రతి మనిషికి మనశ్శాంతి కలిగి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ సందేశంలో హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి విలువలు, సమాజంలో ఐక్యత అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఆయా మండల గ్రామ ప్రజల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమృత్ 2.0 నీటి ట్యాంకుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**చట్టం రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని స్థానిక బీజోన్ సెంటర్, ఎస్ఆర్కే పాఠశాల సమీపంలో చేపట్టిన అమృత్ 2.0 పథకం నీటి ట్యాంకుల నిర్మాణ పనులు, పైప్ లైన్ల ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి లతో కలిసి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి పరిచయం చేసుకున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణంపై ఆకస్మిక తనిఖీ



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం గవల్లపల్లి జంగరాయిపేటలో ఎరువుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని రికార్డులు, స్టాక్ నిల్వలు, బిల్లు పుస్తకాలు, ఇన్వాయిస్ వివరాలను పరిశీలించారు. తనిఖీల సమయంలో స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని దుకాణ యజమానులకు సూచించారు. అనుమతు లేని నాసిరకం ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చికెన్ వ్యాపారులకు నోటీసులు




**చట్టం భీంగల్ :** భీంగల్ పట్టణంలో గల చికెన్ షాప్ యజమానులకు శుక్రవారం మునిసిపల్ ఆధ్వర్యంలో నోటీసులు జారీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా చికెన్ షాప్ నుండి వెలబడే చికెన్ వ్యర్థాలను పట్టణంలో అక్కడక్కడ పారేయడంతో దుర్వాసన వెదజల్లి అవకాశము ఉన్నందున వారికి నోటీసుల ద్వారా హెచ్చరించారు. పట్టణంలోని కుప్కల్ రోడ్ లో గల డంపింగ్ యార్డ్ లోనే చికెన్ వ్యర్థాలను వెయ్యాలని మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. లేనియెడల మున్సిపల్ చట్టం 2019 ప్రకారం వారికి జరిమానా తో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది లు ఓంకార్, సంతోష్, రఘు, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ పోచమ్మకు విట్టల్ రెడ్డి పూజలు



**చట్టం, కుంటాల :** నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని విట్టాపూర్ గ్రామంలో శుక్రవారం ముత్యాలమ్మ తల్లి పోచమ్మ తల్లి, మహాలక్ష్మి అమ్మ, అడెల్లి పోచమ్మ తల్లి, పోతారాజు ఇతర గ్రామ దేవతల యొక్క విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముదురు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా విట్టాపూర్ గ్రామంలో భారీ సంఖ్యలో మహిళా సోదరీమణులు (పుట్టింటి ఆడపడుచులు) యువకులు, పరిసర గ్రామస్తులు ఉదయం నుండి నూతన గ్రామ దేవతలకు వేద పండితుల వేదమంత్రాలు మధ్య పూజలు చేపట్టగా గ్రామం వేద మంత్రాలతో మార్మోగింది దీనితో గ్రామస్తుల తరపున ఉచిత అన్నదానం చేపట్టగా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామ పెద్దలు, స్థానిక సర్పంచ్ సిందే లింగరావు పటేల్, ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్ రమేష్, సుదర్శన్ రెడ్డి, రమణ గౌడ్, రాజేందర్, ఓలా రాజేందర్ వీడిసి అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# చిన్న విషయాలకు కేసులు వద్దు – ప్రజలకు అవగాహన కార్యక్రమంలో న్యాయ నిపుణుల సూచనలు




**చట్టం, శంషాబాద్ :** ప్రతి చిన్న విషయాలపై ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగడం సబబు కాదని న్యాయ నిపుణులు పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితంలో మానసిక ప్రశాంతత కూడా ఎంతో ముఖ్యమని సూచించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలోని మల్కారం గ్రామంలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ, సాధ్యమైనంతవరకు చిన్న చిన్న వివాదాలను కేసుల దాకా తీసుకెళ్లకుండా పరస్పరం చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. ఉచిత న్యాయ సలహాల కోసం న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించాలని తెలిపారు. సంస్థ సూచనలను పాటిస్తూ సరైన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సీఐ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సివిల్ తగాదాలకు సంబంధించి న్యాయస్థానాలను ఆశ్రయించడం ఉత్తమమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ వీక్' కార్యక్రమం విజయవంతం చేద్దాం: ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**చట్టం మెదక్ ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న "అరైవ్ అలైవ్ వీక్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని ఎస్పీ తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



గ్రామ సర్పంచ్ అధ్యక్షతన 8-9 మంది సభ్యులతో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. రిటైర్డ్ టీచర్లు, వైద్యులు, ఆశా/అంగన్‌వాడీ సిబ్బంది, యువజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులను సభ్యులుగా చేర్చి, కనీసం ముగ్గురు మహిళలకు ప్రాధాన్యం ఇస్తారు. రోడ్డు భద్రతపై ప్రమాణ స్వీకారం నిర్వహించి, గుంతలు పూడ్చడం, ఓపెన్ వెల్స్ మూసివేయడం, పొదలు తొలగించడం వంటి చర్యలు చేపడతారు. అవగాహన కోసం వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయనున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే జంక్షన్లను గుర్తించి జీబ్రా క్రాసింగ్‌లు, లేన్ మార్కింగ్‌లు పునరుద్ధరిస్తారు. బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, వార్నింగ్ బోర్డులు, లైటింగ్ మెరుగుదల చేపడతారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, సురక్షిత రోడ్డు దాటే విధానంపై ప్రదర్శనలు నిర్వహిస్తారు. స్కూల్ ప్రాంగణాల్లో వార్నింగ్ బోర్డులు ఏర్పాటు చేసి హ్యూమన్ చైన్ కార్యక్రమాలు చేపడతారు. పిల్లల ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. సోషల్ మీడియా ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపడతారు. డ్రైవర్ల లైసెన్సులు, వాహన పత్రాలు తనిఖీ చేసి ఆటో రిక్షాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. ఓవర్లోడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటారు. రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. పోలీస్, అంబులెన్స్ సిబ్బంది, వాలంటీర్లకు ఫస్ట్ ఎయిడ్, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తారు. ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు జరిమానాల బదులు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. స్కూల్ బస్సుల భద్రత తనిఖీలు చేసి, స్కూల్ జోన్‌లలో జీబ్రా క్రాసింగ్‌లు, సూచికలు ఏర్పాటు చేస్తారు. "స్లో డౌన్ - స్కూల్ జోన్" వంటి హెచ్చరికల ద్వారా విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# బీటీ రోడ్డులు... సెంట్రింగ్ లైట్ల.. ప్రారంభం



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణంలోని మూడో వార్డులో గల పోచమ్మ గుడి నుండి బైపాస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు వెడల్పు పనులు మరియు సెంట్రల్ లైటింగ్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ బోదిరే నాగమణి స్వామి శుక్రవారం ప్రారంభించారు. ఆర్ అండ్ బి నిధులతో రోడ్డు వెడల్పు పనులు సెంటర్ లైటింగ్ నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుంది. ఈ సందర్భంగా బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సంటి లత నర్సయ్య కౌన్సిలర్ తోట సతీష్, సందీప్, అనంతరావు, ఆరేపల్లి నాగేంద్రబాబు, ప్రజా ప్రతినిధులు కన్నె సురేందర్, చెప్పాల గణేష్, బాలగంగాధర్, సురేష్, గంగయ్య, దినేష్, మందుల కిరణ్, గంగామణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు పర్వదినాన్ని పేదలకు ఉచిత అన్నదానం



**చట్టం, లోకేశ్వరం :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంకు చెందిన మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు తమ పుట్టిన రోజు శుభ సందర్భంగా శుక్రవారం నిరుపేదలకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మా అమ్మ నాన్న పౌండేషన్ వ్యవస్థాపకులు యం ఆంజనేయులు జన్మదినాన్ని పురస్కరించుకొని లోకేశ్వరం మండలంలోని ఒక ఫంక్షన్లో మిగిలిపోయిన ఆహార పదార్థాలను సేకరించి లోకేశ్వర్ మండలంలోని లక్ష్మీ నగర్ తండాలో దాదాపు 130 మంది నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు ఇప్పటికే చలికాలంలో నిజామాబాద్ నిర్మల్ బైంసా పట్టణాలలో చలికి గజగజ వణుకుతున్న అభగ్యులకు దుప్పట్లు పంపిణీ తో పాటు నూతన వస్త్రాలను కొనుగోలు చేసి. అంతేకాకుండా లోకేశ్వరం బైంసా నిర్మల్ ప్రాంతాలలో ఎవరైనా పుట్టిన రోజు జరుపుకునే వారు తమ వంతు సహాయంగా ఆంజనేయులుకు సమాచారాన్ని చరదీసి డబ్బుల రూపంతో కొందరు నూతన వస్త్రాలు ఇలా అనేక కార్యక్రమాలు చేయాలని తెలుపగా శుభకార్యాలు మిగిలిపోయిన అన్నాన్ని మండుతున్న ఎండల్లో పని చేస్తున్న కార్మికులకు తమ వంతు సహాయంగా సొంత వాహనంలో వెళ్లి అన్నదానం చేయడంతో పాటు అంతే కాకుండా నిర్మల్ నుండి ఆదిలాబాద్ మార్గాన వెళ్లే దట్టమైన అడవి ప్రాంతంలో అడవి జంతువులు వానరులకు పండ్లు పలహారాలతో పాటు వాటికి నీటి తొట్టెలను కట్టి మీరు అందించడం జంతుప్రమిగా కూడా ఆయన స్వభావం ఇంజనీర్ కు ఇప్పటికే జాతీయ రాష్ట్ర జిల్లా ఉత్తమ అవార్డులు లభించడంతోపాటు ఇలాంటి బ్రహత్తర కార్యక్రమాలు చేయడం వలన పేద నిరపేదలు ఇప్పటికే తమ దివ్య ఆశీస్సులను అందిస్తున్నారు.

# మిషన్ భగీరథ పైప్లైన్ రిపేరు చేయించిన సెక్రటరీ



**చట్టం జుక్కల్;** కామారెడ్డి జిల్లా జుక్కల్ మేజర్ గ్రామపంచాయతీలో దుర్గామాత టెంపుల్ దగ్గరలో గల వాటర్ ట్యాంక్ వద్ద మిషన్ భగీరథ పైపు లీకేజీ కావడం జరిగింది. ఇట్టి లీకేజీని శుక్రవారం రోజు పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ దగ్గర ఉండి జాయింట్ చేసి పూర్తి చేయడం జరిగింది..

# కిర్గుల్ (కె) గ్రామంలో చలివేంద్రం ప్రారంభం



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండలం పరిధిలోని కీర్గుల్ (కె) గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ మాలేగాం మధుప్రీతి, సురేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి అధ్వర్యంలో రోజు రోజుకు మండుతున్న ఎండలు ఉష్ణోగ్రత దృశ్య వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం ఏర్పాటు చేశారు. గ్రామంలోని గ్రామపంచాయతీ సమీపంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రయాణికులకు, గ్రామస్తులకు, తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, గ్రామస్థులు ఇబ్బంది పదకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ప్రారంభించమని సర్పంచ్ మధుప్రీతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, కో ప్లే, నాగనాథ్, బిజెపి కార్యకర్త సిందే వినయ్ రావు పటేల్, కధం సాయినాథ్ పటేల్, కర్రోల్ల మల్లయ్య, పెద్ద కాపు సక్కరి, అగ్గోళ్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని గ్రామస్తులు అక్షించారు.

# నిర్మల్‌లో ఘనంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా పట్టణ కేంద్రంలో ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జరిగింది. జిల్లా కేంద్రంలోని బి.ఆర్. అంబేద్కర్ భవన్‌లో ఆయుష్ మెగా శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉదయం అవగాహన శిబిరం నిర్వహించి ప్రజలకు హోమియోపతి, ఆయుర్వేద, యునాని వైద్య విధానాలపై సమాచారం అందించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అనుభవజ్ఞులైన వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా చికిత్స అందించారు. అవసరమైన మందులను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి నారాయణ రావు, హోమియో వైద్యులు రాజేందర్, రాం ప్రసాద్, తిరుముల, వైష్ణవి, యునాని వైద్యులు సంతోషి, ఆయుర్వేద వైద్యులు స్వప్న, శ్వేత, మనీషా, నిలోఫర్ అంజమ్ పాల్గొన్నారు. డిస్ట్రిక్ట్ గ్రామ మేనేజర్ శ్రవణ్, ఫార్మాసిస్టులు నర్సారెడ్డి, ప్రకాష్, రమణ, వెంకటేష్, విజయ్, ఆయుష్ సిబ్బంది, యోగా శిక్షకులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేసిన సర్పంచ్ లక్ష్మీ బలరాం సింగ్



**చట్టం నసురుల్లాబాద్ :** కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం బొప్పాస్ పల్లి గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నూతనంగా 25 ఇండ్లు మంజూరు కావడంతో గ్రామ సర్పంచ్ లక్ష్మీ బలరాం సింగ్ నూతనంగా నిర్మిస్తున్న ఇండ్లకు ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ చందర్ నాయక్, ఎంపీడీవో రవి ఈశ్వర్ గౌడ్, గ్రామ సెక్రెటరీ, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు నాయకులు అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థలో సమ్మె రోజుకు సైరాన్...3వ సమ్మె చేరుకుంది




**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** కామారెడ్డి డివిజన్ లో ఆర్టిసన్ కార్మికులు మరియు CL ఆన్మ్యన్ కార్మికులు అందరూ సమ్మె లో పాల్గొన్నారు. ఇట్టి సమ్మె ఉదేశ్యం ఇపుడు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ మెంట్ లో ఉన్నటు వంటి ఆర్టిసన్ కార్మికుకు APSEB సర్వీస్ రూల్స్ తోపాటు కన్వర్షన్ ఇవ్వాలి. అదేవిధముగా CL ఆన్మ్యన్ కార్మికులను TGSPDCL కంపెనీ తరహాలో ఆర్టిసన్ కార్మికులుగా గుర్తించాలి మరియు పీస్ రేట్ వర్కలకు GO. NO. 11 ప్రకారం వేతలు వర్తిపాపజేయాలి. ఇట్టి సమ్మె కు మద్దతుగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ హరి కృష్ణా కామారెడ్డి జిల్లా జేఏసీ కో చైర్మన్ భీంరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిష్ట గౌడ్, కామారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ జయసింహ రెడ్డి కామారెడ్డి డివిజన్ జేఏసీ చైర్మన్ సునీల్ గౌడ్, కన్వీనర్ రంజిత్ యాదవ్ T.స్వామి CL అన్మెన్ కార్మికులు రవి నితిన్ ప్రదీప్ తదితరులు పాల్గొనారు.

# మార్కెట్లోకి విడుదలైన ఫెంటామైన్ మై కోహిల్ ఉత్పత్తులు

**ఘనంగా ప్రారంభించిన హే రాంబ ఇండస్ట్రీస్ నిర్వాహకులు**




**చట్టం,శంషాబాద్ :** ఫెంటామైన్, మహికోల్ ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేశారు. హైదరాబాదులోని బొమ్మరాస్ పేట, షామీర్పేటలోని లియోనా హోలీ స్టిక్ డెస్టినేషన్ రిసార్ట్ నందు శుక్రవారం నిర్వాహకులు గ్రాండ్ ఈవెంట్లో పెంటమైన్ మైకోహిల్ ఉత్పత్తులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే శెట్టి మాట్లాడుతూ పంట పోషక విభాగం ప్రపంచవ్యాప్తంగా అలాగే భారత దేశంలోని 15% పైగా వార్షిక సమగ్రత వృద్ధి రేటుతో అభివృద్ధి చెందుతుందన్నారు ఈ రంగంలో మా ప్రవేశం ముందడుగు ఉంటుందని వచ్చే మూడు సంవత్సరాలల్లో ఈ విభాగం నుంచి వేగవంతమైన వృద్ధికి లక్ష్యంగా పెట్టుకుంటామని అన్నారు. ప్రపంచ స్థాయి పరిశోధన మరియు అభివృద్ధి ఆధునిక తయారులతో స్వయంగా రైతులే ప్రపంచస్థాయి పరిష్కారం అందించడమే మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ హెరాంబా ఇండస్ట్రీస్, ఆర్కే శెట్టి మేనేజింగ్ డైరెక్టర్ హేరంబా ఇండస్ట్రీస్, సతీష్ తివారి వైస్ ప్రెసిడెంట్, సేల్స్ & మార్కెటింగ్ హేరంబా ఇండస్ట్రీస్ తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
శనివారం
11.04.2026


# పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు పూర్తి ఏర్పాట్లను చేయాలి

- **రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్, సి.ఆర్.ఎన్. & ఎండి టి.జి.ఆర్.డి.సి. అధికారి మోహన్ నాయక్**



**చట్టం రామకృష్ణాపూర్ (మంచిర్యాల కలెక్టరేట్):** గోదావరి పుష్కరాలు2027 లో భాగంగా పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్, సి.ఆర్.ఎన్. & ఎండి టి.జి.ఆర్.డి.సి. అధికారి మోహన్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య లతో కలిసి దేవాదాయ, నీటిపారుదల, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులతో పుష్కర ఏర్పాట్లకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్, సి.ఆర్.ఎన్. & ఎండి టి.జి.ఆర్.డి.సి. అధికారి మాట్లాడుతూ పుష్కర ఏర్పాట్లలో భాగంగా ప్రజా ప్రయోజనకరమైన సౌకర్యాలు మాత్రమే కల్పించాలని, దేవాదాయ శాఖ పరిధిలోని గోదావరి నది తీర ప్రాంతంలో ఏర్పాటు చేసే పుష్కర ఘాట్ల వద్ద గల ఆలయాల అభివృద్ధి పనులు, భక్తులకు అవసరమైన తాత్కాలిక ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలకు సమర్పించాలని తెలిపారు. టైర్ 1 పనులలో భాగంగా పుష్కర ఘాట్ల అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు సరైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పుష్కర ఘాట్లకు చేరుకునే రూట్ లో రహదారుల మరమ్మత్తు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో పుష్కర ఘాట్ల వద్ద స్నానపు ఏర్పాట్లు, భక్తుల సౌకర్యార్థం మెట్ల ఏర్పాట్లకు సంబంధించిన పనుల ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పారిశుద్ధ్యం, ఫుట్ పాత్, లైటింగ్ ఏర్పాట్లకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పుష్కర ఘాట్ల వద్ద అవసరమైన లైటింగ్ కొరకు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల ఏర్పాటు కొరకు అవసరమైన ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో గల గోదావరి పుష్కర ఘాట్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గనులలో విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు

- **డీడీఎంఎస్ కమలేష్ చౌదరి**



**చట్టం రామగుండం :** సింగరేణి రామగుండం ఏరియా 1 పరిధిలోని టి.టి.సి (TTC) నందు శుక్రవారం గనులలో విద్యుత్ భద్రత మరియు హెచ్.టి (HT) సబ్‌స్టేషన్ల నిర్వహణపై ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. లలిత్ కుమార్ (జి.ఎం, ఆర్జీ1) సూచనల మేరకు నిర్వహించిన ఈ సదస్సుకు హైదరాబాద్ డీడీఎంఎస్ (SCZ) కమలేష్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భద్రతా ప్రమాణాలు: గనులలో పనిచేసేటప్పుడు విద్యుత్ ప్రమాదాలను ఎలా నివారించాలో మరియు అత్యున్నత భద్రతా ప్రమాణాలను ఎలా పాటించాలో వివరించారు.
**సాంకేతికత:** హై టెన్షన్ (HT) సబ్‌స్టేషన్ల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన కల్పించారు.
**అప్రమత్తత:** క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండటం ద్వారానే ప్రమాద రహిత సింగరేణిని సాకారం చేయవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, టిటిసి మేనేజర్ అశోక్ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, డీజీఎంలతో పాటు వివిధ గనుల గ్రూప్ ఇంజనీర్లు, పిట్ ఇంజనీర్లు, సేఫ్టీ ఆఫీసర్లు, ఎలక్ట్రికల్ ఇంజనీర్లు మరియు ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆర్జీ1 బ్రాంచ్‌కు నూతన నాయకత్వం ఎంపిక




**చట్టం రామగుండం :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ1 బ్రాంచ్ కమిటీ సమావేశం గురువారం సాయంత్రం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో నిర్వహించారు. సమావేశానికి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు సంకె అశోక్ అధ్యక్షత వహించారు. యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశంలో 'సేవ్ సింగరేణి పోరు జాత' కార్యక్రమం, అలాగే సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ పోరాట కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఆర్జీ1 బ్రాంచ్ నూతన కమిటీని ఎంపిక చేశారు. బ్రాంచ్ కార్యదర్శిగా రంగు శ్రీను, సహాయ కార్యదర్శిగా మాదన మహేష్‌ను ఎన్నుకున్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకత్వానికి బ్రాంచ్ ఆఫీస్ బేరర్లు, పిట్ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

## మూడు రోజులుగా కొనసాగుతున్న విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని విద్యుత్ డివిజనల్ కార్యాలయం వద్ద తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె గత మూడు రోజులుగా కొనసాగుతున్నది. బుధవారం రోజు ప్రారంభమైన ఈ సమ్మె, తమ సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యేంతవరకు కొనసాగిస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. విద్యుత్ ఆర్టిసన్, అన్‌మ్యాన్డ్ పీస్ రేట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఈ సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎన్‌పీడీసీఎల్ కంపెనీ కన్వీనర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మూడో రోజు కార్యక్రమాన్ని కార్మికులు విజయవంతంగా నిర్వహించారు. ఈ సమ్మెలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా చైర్మన్ నూత్ పల్లి గంగాధర్, జిల్లా జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్, ఆర్మూర్ డివిజన్ చైర్మన్ గణేష్, కన్వీనర్ సుధీర్, రాజమోహన్ రెడ్డి, ఎర్రన్న, రమేష్, నరసయ్య, అశోక్, సత్యనారాయణ, మహేందర్, మూల శ్రీనివాస్, పోతుల సాయిలు, పీర్ భాష, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ పరీక్షల ఫలితాలు విడుదల



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో పీజీ ప్రథమ, తృతీయ సెమిస్టర్ ఫలితాలను ప్రిన్సిపల్ డా.కె.విజయ్ కుమార్ విడుదల చేశారు. తెలంగాణ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ సంపత్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ సెమిస్టర్లో దాదాపు అన్ని విభాగాల్లో 90 శాతానికి పైగా ఉత్తీర్ణత నమోదైందన్నారు.

## జీవన్ రెడ్డి–కేసీఆర్ భేటీ భావోద్వేగం

- **కలిసి పనిచేయాలనే సంకల్పం వ్యక్తం**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ఎర్రవెల్లి నివాసంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మాజీ మంత్రి జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన రాక సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ భేటీ సమయంలో కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎల్. రమణ, డా. సంజయ్, జోగినపల్లి సంతోష్ కుమార్, విద్యాసాగర్ రావు తదితరులు పాల్గొన్నారు. జీవన్ రెడ్డి వెంట కుటుంబ సభ్యులు, అనుచరులు కూడా ఉన్నారు. భేటీ సందర్భంగా భావోద్వేగానికి లోనైన జీవన్ రెడ్డి, తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. చాలా కాలం తర్వాత కలిసి పనిచేసే అవకాశం రావడం ఆనందంగా ఉందని, తనను కలిసి పనిచేయడానికి దేవుడే పంపించాడని పేర్కొన్నారు. దీనికి స్పందించిన కేసీఆర్, జీవన్ రెడ్డిని ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని స్వాగతించారు. దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. తరువాత కొంతసేపు ఇష్టాగోష్టి జరిపిన అనంతరం జీవన్ రెడ్డి బృందాన్ని లంచ్‌కు ఆహ్వానించారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**చట్టం / పరకాల ;** పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో శుక్రవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పాలిటెక్నిక్ విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తూ ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగించుకొని చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్షణాలు ఎంచుకొని వాటి సాధన దిశగా అడుగులు వేయాలని తెలిపారు. కళాశాల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ కమిషనర్ అంజయ్య, జిల్లా ఇండస్ట్రియల్ మేనేజర్ పవన్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులు, ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ, అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ అభివృద్ధి దిశగా అడుగులు

**రాజ్యసభ సభ్యుడు వేమ నరేందర్ రెడ్డికు ఘన సన్మానం**



**చట్టం న్యూస్ బీర్కూర్ (బాన్సువాడ) :** హైదరాబాద్‌లో నూతనంగా రాజ్యసభకు ఎన్నికైన సభ్యుడు వేమ నరేందర్ రెడ్డిను బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాన్సువాడ మాజీ శాసనసభ్యుడు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి నరేందర్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ భేటీ సాదారణ మర్యాదపూర్వక కలయికగా మాత్రమే కాకుండా, బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చలకు వేదికగా మారింది. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత వంటి అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. రోడ్లు, తాగునీరు, విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక అవసరాలపై మరింత దృష్టి సారించాలని నిర్ణయించారు. రైతుల సంక్షేమం కూడా ఈ చర్చల్లో ప్రధానంగా నిలిచింది. వ్యవసాయానికి అనుకూల విధానాలు, నీటి పారుదల సదుపాయాల విస్తరణ, పంటలకు సరైన మద్దతు ధరలు కల్పించడం వంటి అంశాలపై పార్లమెంట్ స్థాయిలో బలంగా వినిపించాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, నూతన బాధ్యతలు స్వీకరించిన నరేందర్ రెడ్డి ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ పార్లమెంట్‌లో రాష్ట్ర సమస్యలను గట్టిగా ప్రస్తావిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో విస్తృత పర్యటనలు చేపట్టి, గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను చురుకుగా నిర్వహించాలనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ మద్దతు, సంఘీభావాన్ని తెలియజేశారు.

## గ్యాస్ రిపేరుల పేరుతో ఇంట్లోకి ప్రవేశించి దొంగతనాలు

- **నిందితుడు అరెస్ట్**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీల సందర్భంగా ఒక దొంగను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సి.ఐ మల్లేష్ యాదవ్ పర్యవేక్షణలో, ఎస్.ఐ ముప్పు సురేష్ సిబ్బందితో కలిసి శుక్రవారం మొగుళ్ళపల్లి పెద్ద వాగు బ్రిడ్జ్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో నిందితుడు అనుమానాస్పదంగా సంచరిస్తూ కనిపించాడు. నిందితుడు హనుమకొండ జిల్లా పలివేల్పుల భీమారం ప్రాంతానికి చెందిన మిర్యాల భాస్కర్ (30), వడ్డెర, కూలి. విచారణలో భాగంగా అతను 2903 తేదీన మొగుళ్ళపల్లి మండలం ఇప్పలపల్లి గ్రామంలో గ్యాస్ స్టవ్ రిపేర్ పేరుతో ఇంటిలోకి ప్రవేశించి రూ.15,000 నగదు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అదేవిధంగా వరంగల్, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాల్లో ఇదే తరహాలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించాడు. ఇప్పటి వరకు అతనిపై 30కి పైగా దొంగతన కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుండి మొత్తం రూ.48,820 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో రూ.15,000 ఇప్పలపల్లి గ్రామ దొంగతనానికి సంబంధించినదిగా గుర్తించారు. మిగిలిన నగదు ఇతర ప్రాంతాల్లో చేసిన దొంగతనాలకు సంబంధించినదిగా భావిస్తున్నారు. అదనంగా ఒక బైక్, బంగారం మరియు వెండి ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన నగదు, ఆభరణాలను సీజ్ చేసి నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

**ప్రజలకు విజ్ఞప్తి:**
అపరిచిత వ్యక్తులను ఇంటిలోకి అనుమతించే ముందు వారి వివరాలు తప్పనిసరిగా ధృవీకరించుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.

## గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు అంకితభావంతో పనిచేయాలి

- **గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం ప్రధాన లక్ష్యంగా ఉండాలి**
- **ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**
- **సర్పంచ్ లతో సమావేశాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**చట్టం / పరకాల ;** పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం పరకాల, నడికుడ,దామెర, ఆత్మకూరు మండలాల పరిధిలోని సర్పంచ్ లు మరియు అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి కోసం నూతన సర్పంచులు అంకితభావంతో పనిచేయాలి అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.ప్రజలతో సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలి అని,ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరేలా సమర్థంగా అమలు చేయాలి అన్నారు.అలాగే ఎండాకాలంలో నీటి ఎద్దడి నివారణకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి అని,మిషన్ భగీరథ నీటి సరఫరా,బోరు బావుల మరమ్మతులు, పైప్‌లైన్ లీకేజీల అరికట్టడం, తదితర చర్యలు చేపట్టాలని అన్నారు.

## ఘనంగా హరి నాయుడు జన్మదిన వేడుకలు



**చట్టం శంషాబాద్:** శంషాబాద్ జోన్ పరిధిలో హరి నాయుడు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలో సాయి కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నపు ప్రభువు ముదిరాజ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం హరి నాయుడు చేత కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాము, రాపోల్, వినోద్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.


## ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌పై సమీక్ష సమావేశం



**చట్టం /హనుమకొండ;** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన అంశాలపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన ముఖ్య వివరాలను సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మెప్మా పీడీ జోనా, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రేమ కళతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో ఆగిపోయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల బిల్లులు మంజూరు

- **ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు స్పందనతో లబ్ధిదారులకు బిల్లులు అందజేత**



**చట్టం గాంధారి;** గాంధారి మండలం సర్వాపూర్ గ్రామంలో గత ప్రభుత్వం హాయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారుల బిల్లులు ఆగిపోవడంతో. ఈ సమస్యను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే జోక్యంతో హౌసింగ్ శాఖ పెండింగ్ బిల్లులను విడుదల చేసింది. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందించడం జరిగింది. బిఆర్ఎస్ హయాంలో అప్పులు చేసి ఇండ్లను నిర్మించుకున్నారు నిర్మాణం పూర్తి అయిన తర్వాత కూడా బిల్లులు మంజూరు కాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం చేపూర్, పల్లె (హరిపూర్ ) రెండు గ్రామల లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు శుక్రవారం రోజు సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్, ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ కె చిన్నా రెడ్డి, సమక్షంలో వారి చేతుల మీదుగా గ్రామ పంచాయతీ ఆవరణలో పంపిణీ చేశారు. పల్లె గ్రామానికి చెందిన ఎడ్ల భోజన్న, కు రూ.33 వేలు, చేపూర్ గ్రామానికి చెందిన మేడిపల్లి రోజా, కు రూ.60 వేలు, బుర్రోళ్ల రాజుకు 23వేలు, దాసరి సతీష్ కు రూ.27 వేలు, మొత్తం ఒక్క లక్ష 43వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుంకపక రవి, రెండు గ్రామల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, రాంసన్, మాజీ సర్పంచ్ ఇందూర్ సాయన్న, ఎన్ ఎస్ రెడ్డి, ఓ బి సీ మండల అధ్యక్షులు కటికే శ్రీనివాస్, కొంపల్లి సుధాకర్, కె గంగాధర్, నితిన్, రాజ్, బేర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యం: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**చట్టం/హనుమకొండ ;** సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా హనుమకొండ జిల్లాలో వైద్య ఆరోగ్య, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిబిరం,యోగ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హాజరై ప్రారంభించి, స్వయంగా యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగా మన భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, మన దేశంలో పుట్టిన యోగా విధానం నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రాముఖ్యత పొందిందన్నారు. యోగా దినోత్సవాన్ని ప్రపంచ దేశాలు జరుపుకోవడం మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. లండన్ వంటి విదేశీ నగరాల్లో కూడా చిన్నారులకు వారానికి ఒక రోజు యోగా తరగతులు నిర్వహించడం జరుగుతుండటం, యోగా ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ప్రత్యేకంగా మహిళలు, ముఖ్యంగా ముప్పై సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా యోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని, మందులపై ఆధారపడే అవసరం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానీమన్ జయంతి మరియు ఆయుష్ దినోత్సవం సందర్భంగా వడ్డేపల్లి పార్క్‌లో ఆ మహనీయుని చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉచిత హోమియో, ఆయుర్వేద వైద్య సేవలతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని కార్పొరేటర్ దాస్యం అభినయ భాస్కర్ ప్రారంభించగా, డిఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య ఆయుష్ వైద్య సేవల విశిష్టతను వివరించారు. అనంతరం వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా హోమియో మరియు ఆయుర్వేద మందులను అందజేశారు.

**ఈ శిబిరంలో మొత్తం 453 మంది రోగులకు వైద్య సేవలు అందించారు.**

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, ఆయుష్ జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ ఎస్. మహేంద్ర కుమార్ , జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భాను కుమార్,డిఎం హెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిపిఆర్ ఓ ఆయుబ్ అలీ, వైద్యులు డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, డాక్టర్ రజిత, డాక్టర్ శోభ, డాక్టర్ కిరణ్ కుమార్, ఫార్మసిస్ట్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

